# <u>వ్యవసాయ శాఖ ప్రెస్ నోట్</u>

ఈ రోజు (తేదీ: 28.08.2018) సెక్రటరియేట్ డి-బ్లాక్ నందు గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ (A&C) శ్రీ పార్థసారథి గారి అధ్యక్షతన వారి ఛాంబర్ లో రైతు భీమా పై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశము లో రైతు భీమా పథకం నందు నమోదు చేసుకొన్న రైతుల సంఖ్య, మరణించిన రైతుల ధ్రువీకరణ, క్లైయిమ్ ల సంఖ్య, ఎల్ ఐ సి వారు క్లైయిమ్ సెటిల్మెంట్ ల పై సమీక్షా జరిపారు.

ఈ రోజు వరకు రైతు భీమా పోర్టల్ నందు 417 మంది రైతుల మరణాలు జరిగినట్లు తెలిపారు. ధ్రువీకరించిన మరణాల లో 384 మంది రైతుల డేటా ను క్లైయిమ్ కొరకు ఎల్ ఐ సి వారికి సమర్పించగా 306 రైతు కుటుంబ నామినీలకు 5 లక్షల పరిహారము చొప్పున వారి బ్యాంకు ఖాతా లో జమ చేసారు. క్లైయిమ్ సెటిల్మెంట్ త్వరితగతిన అయ్యేందుకు ఎల్ ఐ సి వారు పూర్తిగా ఆటోమేషన్ చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు. ఎల్.ఐ.సి ముంబాయి ఉన్నత స్థాయి అధికారి శ్రీ రఘు పాల్ సింగ్ (ఐ టి & గ్రూప్ స్కీం హెడ్,) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు - రైతు బీమా పథకాన్ని ప్రసంశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ (A&C) శ్రీ పార్థసారథి గారు ప్రస్తుత క్లైయిమ్ లను త్వరితగతిన సెటిల్మెంట్ చేసినందుకు ప్రభుత్వము తరుపున ఎల్ ఐ సి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ ఐ సి ప్రతినిధులు, వ్యవసాయశాఖ లో క్షేత్ర స్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు, మరియు ఎస్ ఐ సి అధికారుల పని తీరుని ప్రసంశించారు.

ఈ కార్యక్రమము లో ఎల్ ఐ సి జోనల్ మేనేజర్, శ్రీ ఆర్. చందర్, ఎల్ ఐ సి రీజినల్ మేనేజర్, మరియు వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయము లోని డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి శైలజ, అసిస్టెంట్ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు మరియు ఎస్ ఐ సి అధికారులు పాల్గొన్నారు